19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 03 జులై 2025



## సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం అండ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 2 :** సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని ,వారి సమస్యల పరిష్కారానికి తాను ఏళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్ అన్నారు. బుధ వారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టి కి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామ న్నారు..జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి. యాకూబ్, బత్తుల శంకర్,నాయిని సంజీ వ రావు, ఎం.డి.ఇక్బాల్, పబ్బా శివా నందం, వొజ్జల బుచ్చిరెడ్డి, బి.రాజేశ్వర్, కే.సత్యనారాయణ, కరుణ, విజయ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ స్మార్ట్ సిటీ కాదు..

# స్మార్ట్ లెస్‌గా తయారు చేశారు

- బిఆర్ఎస్ నేతలు..
- డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించి తీరుతా
- సింగరేణి సిఎండి పలు కంపెనీల పారిశ్రామికవేత్తల సహకారం తీసుకుంటా..
- ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు
- ఎల్లప్పుడూ అండగా నిలుస్తా
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జులై 02 :** సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డంపు యార్డు సమస్య పరిష్కారంలో భారత దేశంలోనే ముందుండి మంచి పేరు సంపాదించుకున్న ఇండోర్ తరహాలోనే కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు తాను ముందుండి కార్యాచరణ రూపొందిస్తానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజ కవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నగర శివారులో డంపు యార్డు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలు శ్వాసకోశ క్యాన్సర్ ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనేందుకే స్వయంగా డంప్ యార్డ్ పరిశీలించేందుకు వచ్చానని తెలిపారు. బుధవారం సాయంత్రం కరీంనగర్ శివారులోని బైపాస్ రోడ్ లో ఉన్న డంపు యార్డును వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలిం చారు. ట్రాక్టర్లో వెళ్లి డంప్ యార్డ్ పరిస్థితిని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సమస్య వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు తదిత అంశాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, స్థానిక ప్రజల సమక్షంలో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడారు. కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య పరిష్కరించేందుకు తాను ముందుంటానని, ప్రజల ఆవేదన కాదు ఇది నా ఆవేదన అని పేర్కొన్నారు. డంప్ యార్డ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, ప్రజలను నిత్యం వేధిస్తున్నదని ఈ సమస్య పరిష్కారానికి ఒక మార్గాన్ని అన్వేషిస్తున్నానని తెలిపారు. భారత దేశంలోనే ఇండోర్ 2లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలపై పోలీస్, మున్సిపల్ అధికారుల కృషి



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 2 :** కరీంనగర్ నగరంలో తర చుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి శాశ్వత పరిష్కార మార్గాలపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐఏఎస్ లు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధ వారం నాడు నగరంలోని బ్లాక్ స్పాట్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, మున్సిపల్ కమిషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే మరియు తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించా మని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రమాదా లకు గల కారణాలను అధ్యయనం చేస్తు న్నామని, వాటి నివారణకు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పద్మ నగర్ బైపాస్, రాం నగర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్డు, నాఖా చౌరస్తా, కేబుల్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు వద్ద గల మలుపులను -2లో

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 2:** అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 29,30, 31 ,3,6,8 వార్డుల్లో రూ.80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా 44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. 30, 8వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పట్టణంలో అన్ని ఆలయాలు,మసీదులు, చర్చిలకు నిధులు మంజూరు చేశామని, పట్టణం పచ్చదనం, పారిశుధ్యం ప్రజల సహకారం అవసరమన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తానని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 140 కోట్ల నిధులు పట్టణ అభివృద్ధికి మంజూరు అయ్యాయని, నూతనంగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి 50 కోట్ల ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, భవిష్యత్ అవసరాల,తరాల కోసం ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 2లో

## మేడారం మహా జాతర తేదీలు ఖరారు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2.** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర గా పేరుగాంచిన సమ్మక్క - సారలమ్మ జాతర 2026 లో జరగబోయే తేదీలను పూజారుల సంఘం బుధవారం ఖరారు చేసింది. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, కార్యదర్శి చందా గోపాల్ రావు నేతృత్వంలో సంఘ సభ్యులు సమావేశమై మహా జాతర జరగబోయే తేదీలను ప్రకటించారు. 2026 జనవరి 28 బుధవారం సాయంత్రం 6 గంటలకు సారలమ్మ అమ్మవారు గద్దెకు విచ్చేసి, గోవింద రాజు, పగిడిద్ద రాజులు గద్దెలకు చేరుకుంటారు.2026 జనవరి 29 గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు విచ్చేస్తారు. 2026 జనవరి 30 శు క్రవారం భక్తులు తమ మొక్కుబడులను సమర్పించుకునే ప్రత్యేక దినంగా ఉంటుంది. 2026 జనవరి 31 శనివారం సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లు వనప్రవేశం తో జాతర ముగింపు ఘట్టం పూర్తవుతుందని పూజారులు తెలిపారు. పూజారుల సంఘం చేసిన ప్రకటన ప్రకారం అధికారికంగా జాతర నిర్వహణాధికారులు పరిశీలించి సమీక్షించనున్నారు. మేడారం జాతరకు లక్షలాది భక్తులు దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా విచ్చేస్తారు. దీంతో ఏర్పాట్ల విషయంలో ముందస్తు ప్రణాళిక ఎంతో కీలకం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనికోసం ఏర్పాట్లను ప్రారంభించనుంది. అలాగే అభివృద్ధికి గాను నిధులు తెలంగాణ ప్రభుత్వం కేటాయించానుంది.

### రోడ్డు ప్రమాదాల నివారణకు

### శాశ్వత చర్యలపై పోలీస్, మున్సిపల్ అధికారుల కృషి

**మొదటి పేజీ తరువాయి...**పరిశీలించినట్లు వివరించారు.ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల ఐలాండ్ల ఏర్పాటు, యూ-టర్న్ల ఏర్పాటు, యూ-టర్న్ల కుదింపు, సీసీ కెమెరాల ఏర్పాటు, బైపాస్ రోడ్డులో హెచ్‌కేఆర్ సంస్థ చేపట్టవలసిన నిర్మాణాలు వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖతో పాటు మున్సిపల్, ఆర్అండ్‌బి, హెచ్‌కేఆర్ సంస్థ మరియు స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. నగర ప్రజల భద్రతే లక్ష్యంగా శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి...**4520 డబల్ బెడ్రూం ఇండ్లను జగిత్యాలలో పూర్తి చేశామని, డబల్ బెడ్రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, డిఈ వరుణ్,ఏఈలు శరణ్, అనిల్, నాయకులు క్యాదాసు నాగయ్య,దుమల రాజ్ కుమార్, పంబల రాము, మీర్ ఖాజీం అలీ,కొలగాని ప్రేమలత సత్యం, వారణాసి మల్లవ్వ తిరుమలయ్య,రంగు మహేష్, ఓరుగంటి ప్రభాకర్ రావు, ఈశ్వర్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న తోటి మిత్రులు.



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2:** ఆపద వస్తే తాము ఉన్నామని తోటి మిత్రులు ఆదుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నగునూరి అనిల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో ఖరీదైన చికిత్స చేయించుకున్నాడు. ఆయనతో 2003లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు కలిసి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అనిల్ తండ్రి నగునూరి నరసయ్యకు అందజేయడం జరిగింది.అలాగే దాతలు ముందుకు వచ్చి మరింత సహాయం చేయాలని ఆయన మిత్రులు చేర్నోజు చంద్రశేఖర్ ఈ సురేష్ ఏ సతీష్ కే సుమన్ తదితరులు కోరారు.

## ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వకూడదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వకూడదని అలాగే ప్రజలు నకిలీ యాప్ లతో మోసపోవద్దని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ, రహీం అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ స్టాచు వద్ద ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ లకు బయటి నుండి మెసేజ్లు వస్తున్నాయని అటువంటి మెసేజ్లు ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా వచ్చే వాటిని క్లిక్ చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే సమాచారం ఇవ్వకూడదని పేర్కొన్నారు. నేడు బ్యాంకు పేరుతో ఎందరో మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడిగితే మాత్రం చెప్పకూడదని అన్నారు. నేడు సైబర్ క్రైమ్ లో పెరిగిపోయాయని సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాసి సతీష్, సరిత, రమీజ్ తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ స్మార్ట్ సిటీ కాదు..

# స్మార్ట్ లెస్‌గా తయారు చేశారు

**మొదటి పేజీ తరువాయి....**వేస్ట్ మేనేజ్మెంట్ డంప్ యార్డు సమస్య పరిష్కరించి.. మంచి పేరు సాధించిందని గతంలో ఇండోరు కరీంనగర్ కంటే అద్వానంగా ఉండేదని పేర్కొన్నారు. భారతదేశంలోనే ఇండోర్ మంచి నగరంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నదని చెప్పారు. అక్కడ మన జిల్లా వాసి పరికిపండ్ల నరహరి మున్సిపల్ కమిషనర్ గా పనిచేశారని, ఆయన డంప్ యార్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శానిటేషన్ విషయంలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఇండోర్ ను దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని చెప్పారు. ప్రస్తుతం ఆయన భోపాల్ లో హెల్త్ సెక్రటరీగా పనిచేస్తున్నారని, కరీంనగర్ డంపు యార్డు సమస్యపై ఇటీవల ఆయనతో మాట్లాడానని తెలిపారు. గత 20 సంవత్సరాల నుంచి ఇండోర్ నగరం భారతదేశంలోనే అత్యుత్తమ నగరంగా అవార్డులు సాధిస్తున్నదని పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి ఇండోర్లో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు కరీంనగర్ లో అవగాహన కల్పించేందుకు రెండు రోజులపాటు సెమినార్ నిర్వహిస్తామని, ఇందుకు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించానని తెలిపారు. నరహరి సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారని రాజేందర్రావు పేర్కొన్నారు. తన తండ్రి జగపతిరం అంటే ఈనెలేని అభిమానమని పేర్కొన్నారని తెలిపారు. ఆ గౌరవంతోనే కరీంనగర్ వచ్చి సెమినార్లో పాల్గొంటారని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇండోర్లో డంప్ యార్డ్ సమస్య పరిష్కారంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రత్యేక నిపుణుల బృందాన్ని సైతం తీసుకురావాలని కోరానని చెప్పారు. ఈ సెమినార్ కు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, సి డి ఎం ఏ శ్రీదేవి పలువురు అధికారులను ఆహ్వానించి సెమినార్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.తాను కూడా ఇందుకు సంబంధించిన నిపుణుల బృందాన్ని సైతం తీసుకొస్తానని చెప్పారు. డంపు యార్డు సమస్య పరిష్కారానికి తగిన బడ్జెట్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటానని రాజేందర్రావు తెలిపారు. కరీంనగర్ లోని ఐదు డివిజన్ల ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి ముందు ఉంచి నిధులు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఇందుకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలిసి నిధులు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ నుంచి నిధులు ఇప్పించాలని కోరుతానని తెలిపారు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గుండెల్లో నుంచి మాట్లాడి ప్రజా ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గత బిఆర్ఎస్ పాలకులు స్మార్ట్ సిటీ పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని, కరీంనగర్ ను స్మార్ట్ లేస్ గా తయారు చేశారని మండిపడ్డారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ దరిదాపుల్లో కూడా లేకుండా చేశారని కానీ డంప్ యార్డ్ సమస్యకు మాత్రం పరిష్కారం చూపలేకపోయారని ధ్వజమెత్తారు. వారు చేసిన నిర్వాకం వల్ల ఇక్కడి ప్రజలు గంట గంటకు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు సింగరేణి సిఎండి బలరాం ఎన్ టి పి సి అధికారులు పలు కంపెనీల పారిశ్రామికవేత్తలతో మాట్లాడి డంపు యార్డు సమస్య పరిష్కారంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తానని రాజేందర్ రావు తెలిపారు. 9 ఎకరాల్లో ఉన్న డంప్ యార్డ్ వల్ల ఇక్కడి ఐదు డివిజన్లకు సంబంధించిన ప్రజలు నిరంతనం గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్వయంగా డంప్ యార్డ్ పరిస్థితి చూస్తే తన కళ్ళల్లో నీళ్లు తిరిగాయని, ప్రజల ఏళ్ల నుంచి ఈ వేదన భరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గుట్టలు గుట్టలుగా డంపు పేరుకుపోవడం వల్ల దుర్గంధం వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డంప్ యార్డ్ లో పేరుకుపోయిన చెత్తను తీసుకెళ్లి ఒద్యారం క్వారీ గుంతల్లో పోయడమా లేక రుక్మాపూర్ ప్రాంతంలో తరలించడమా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తామని పేర్కొన్నారు.ఎన్నికలు ఉన్నాయోనో.. ఓట్ల కోసమో ఇక్కడికి రాలేదని ప్రజల సమస్యను పరిష్కరించేందుకు తాను ఇక్కడికి వచ్చానని రాజేందర్ రావు స్పష్టం చేశారు. ఈ సమస్య తన సమస్యగా భావించి పరిష్కరించేందుకు పరిష్కార మార్గాలను కనుక్కుంటానని, ఇక్కడి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అధైర్య పడవద్దు అని మీ వెంట నేనుంటానని భరోసా కల్పించారు. ఈ సమస్య పరిష్కారానికి ఒక కార్యాచరణ ప్రారంభించి ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటదని సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉంటాయని, ఆ దశగా ఆలోచిస్తే తప్పకుండా ఫలితం లభిస్తుందని రాజేందర్ రావు పేర్కొన్నారు. డంపు యార్డు సమస్య పరిష్కారంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని, ప్రజల బాధలు అర్థం చేసుకొని ఈ సమస్య పరిష్కారానికి నిరంతరం పాటుపడతానని రాజేందర్రావు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఈ సమస్య తన ఆవేదనగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యులు అంజన్ కుమార్, కట్ల సతీష్ పడిశెట్టి భూమయ్య, ఆకుల నరసన్న గంట శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు కర్ర రాజశేఖర్, కోటగిరి భూమా గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, సిరాజు హుస్సేన్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, ముద్దసాని క్రాంతి ఆకుల ఉదయ్, దొంతి గోపి, శ్రావణ్ నాయక్, బత్తిని చంద్రయ్య గౌడ్, గడ్డం శ్రీరాములు, బొమ్మ ఈశ్వర్ గౌడ్ బోనాల మురళి పలువురు నాయకులు, స్థానికులు మంగ, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

### బోనాలలో పాల్గొన్న

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ధర్మారం) జులై 2. :** శ్రీ పరివార సమేత దుర్గామాత ఆలయం ఆషాఢ మాసం బోనాల కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. బుధవారం ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రా మంలోని శ్రీ పరివార సమేత దుర్గామాత ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ నూతి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపీ ఆకాంక్షించారు. కొత్తపల్లి శీత్ల భవాని ఆలయానికి, ఎర్రగుంటపల్లి దుర్గా మాత ఆలయానికి సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ వారు ఎంపీకి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాదే సూర్యనారాయణ, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగయ్య, పొన్నవేని స్వామి, దేవి కిషోర్, పాలకుర్తి సాయి వినీత్, బొంగాని సత్యనారాయణ, కంసాని ఎల్లయ్య, ఎండి అస్సుపొన్నం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం వృక్షాలుగా పెంచుదాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2.** మొక్కలు నాటి వృక్షాలుగా పెంచుదామని పెద్దపల్లి లైన్స్ క్లబ్ ఎలైట్ మాజీ అధ్యక్షుడు కొంకటి శ్రీనివాస్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా నాయకురాలు దీపం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 100 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ హాజరై ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల పరిధిలో మొక్కలు నాటుకొని కాపాడాలని పేర్కొన్నారు. మొక్కలు నాటితే వృక్షాలుగా మారి కాలుష్యం నివారించిన వారం అవుతామని అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగిపోయిందని నేటి మొక్కలు రేపటి వృక్షాలుగా మారుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా ఒక్కొక్క మొక్క నాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కారోబార్ బర్ల భూమయ్య ఏఎన్ఎం మెటల్ డా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తమకు సహకరించాలని ఆమె కోరారు.

# మెట్‌పల్లి మున్సిపాలిటీ ఒక మార్పు - అభివృద్ధికి మలుపు

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 02 :** ఒక మార్పు – అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని ఆర పేట వద్ద మొక్కలు నాటటానికి ఫిట్టింగ్ చేయడాన్ని మరియు మారుతి నగర్ శివారులో నేషనల్ హైవే రోడ్లపై పిచ్చి గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని డోజర్ ద్వారా తీయటాన్ని పరిశీలించారు మరియు వెలుల్ల పోయే రహదారిలో మెయిన్ డ్రెయిన్ నుండి వర్షపు నీరు పోవటానికి పైపులు వేయటాన్ని



పరిశీలించారు కమిషనర్ శ్రీ టి మోహన్ మాట్లాడుతూ మన మహోత్సవంలో భాగంగా ఆర్ పేట శివారులో మొక్కలు నాటటానికి ఫిట్టింగ్ చేస్తున్నామని నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా పిచ్చిగడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తొలగిస్తున్నామని తెలిపినారు వెల్లుల్ల పోయే రహదారిలో వర్షపు నీరు పోవడానికి ప్రత్యామ్నాయంగా పైపులు వేసి మెయిన్ డ్రైన్ ద్వారా పంపడం జరుగుతుందని తెలిపారు ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మీ పరిసరాల్లో వర్షం నీరు ఆగకుండా చూసుకోవాలని తెలిపినారు.



# డబ్బ ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక అడ్మిషన్‌లు

**-ప్రధానోపాధ్యాయులను సన్మానించిన ఎంఇఓ**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లోని డబ్బ గ్రామం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ ను ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి బండారి మదు సన్మానించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యర్దుల పెంపుకోసం ముదస్తు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తు గ్రామ పెద్దలు,



గ్రామ వి డి సి,మహిళా సంఘాల, గ్రామ యువజన సంఘుల సహకరం తో పాఠశాల సంఖ్య 40 ఉన్న విద్యార్థుల సంఖ్యను 78వరకు సంఖ్యను పెంచారు.ప్రతి ఇంటి ఇంటికి ప్రచారం చేసి ముందస్తు బడి బాట కార్యక్రమం లు, చేసి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగించి విద్యార్థుల సంఖ్య ను పెంచిన సందర్భంగా మండలం లోనే మొదటి స్థానం లో అత్యధికముగా ఈ విద్యా సంవత్సరం లో 78 విద్యార్థుల సంఖ్య ను పెంచిన సందర్భంగా డబ్బ ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు తనుగుల రమేష్‌ను అభినందించి శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు చిన్నయ్య,అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం వేగవంతం చేసుకోవాలి

**-వన సంరక్షణ సమితి మాజీ చైర్మన్ సింగని మారుతి**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం వేగవతం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఫకీర్ కోండాపుర్ మాజీ వనసంరక్షణ సమితి చైర్మన్ సింగని మారుతి అన్నారు. బుధవారం గ్రామంలో మంజురైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం లబ్దిదారులు నిర్వహించారు. ఈసందర్భంగా మారుతి మాట్లాడుతు అరుహులైన వారందరికీ విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ల ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో మంజూరు చేస్తుదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు దిశగా పని చేస్తుంద న్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం త్వరగా చేసుకుని ప్రభుత్వ ఆదేశానుసారంగా డబ్బులను



నేరుగా కాతలోకీ పొందాలని సూచించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోకల జల,బదనపెళ్ళి దిఫ,తోట భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అదేశాను సారంగా
# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఉండాలి

**-వేములకుర్తి పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** ఇందిరమ్మ ఇల్లు మంజురైన లబ్దిదారులు ఇంటి నిర్మాణం ప్రభుత్వ అదేశాను సారంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ఉండాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ అన్నారు. బుధవారం గ్రామంలో ఇటీవల



ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు భుమి పుజా కార్యక్రమం నిర్వించుకోగ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులతో కలిసి భుమి పుజా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఇంటి నిర్మాణం 400నుండి 600 వందల అడుగు లలోపు ఇంటీనిర్మాణం ఉండలన్నారు.లబ్దిదారులు వెంటనే పనులు చేసుకోని బేస్‌మెంట్ లెవల్లో రూపాయలు లక్ష, పిల్లర్ల లెవల్లో రుపాయలు1.25 లక్షలు, స్లాబ్ లెవల్లో రుపాయలు 1.75 లక్షలు, నిర్మాణం పూర్తయిన తరువాత రుపాయలు లక్ష నగదు వచ్చెందుకు సంబదిత ఇందిరమ్మ ఇంటి పర్యవేక్షణ శాఖ అదికారుల పరిశీలన అనతరం నేరుగా బ్యాంకు ఖాతా లోకి డబ్బులు పడేల చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాంపల్లి వెంకటాద్రి, పెంట లింబద్రి, అల్లెపు గంగాధర్ ,మాలేపు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

**-అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూలై 02 :** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 ప్రదక్షిణలు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్పస్వామివారికి పంచామృత అభిషేకం,అష్టోతర పుజలు నిర్వహించారు. అనతరం భక్తులకు తీర్ద ప్రసాధ వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యల నరేష్, నరేంధర్,గంగ శ్రీనివాస్, మెత్కురి సత్యనారాయణ గౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ గ్రామ లలోని ప్రభుత్వ పాఠశాలలో మెట్ పల్లి ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి అద్వర్యం లో బుధవారం 55 మంది పేద విద్యార్థులకు రాత పుస్తకాలను, ఇతర సామాగ్రిలను ట్రస్టు నిర్వాహకులు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ అధ్యక్షులు సుర్గి శ్రీనివాస్ గౌడ్,లింగపెళ్ళీ గంగాధర్,అశోక్ గౌడ్ , దశ గౌడ్,చింటూ, రవితేజ ,సాయి ప్రశాంత్,సునీల్,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎంపీ వంశీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 02 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అంజన్న ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్ తల్లిఇటీవల మరణించగాబుధవారంపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వారిఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించా రు. నరేష్ తోపాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపికజితేందర్ రెడ్డి,ఏ ఎం సి వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బీసగో ని హరీష్,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గండ్ర శ్రీకాంత్ రావు మండల కాంగ్రెస్ నాయకులు సందీప్ రెడ్డి రాజేశం, ఉదయ్, వెంకటేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# షాదీఖానా నిర్మాణం మూనాళ్ళ ముచ్చటే...

**-మధ్యలోనే నిలిచిన నిర్మాణం**
**-నిరాశలో ముస్లిం మైనారిటీలు**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జూలై 02 :** మెట్‌పల్లి పట్టణంలో షాదీఖానా నిర్మాణం కలగానే మిగిలింది. నిర్మాణం పనులు నిలిచిపోయి సంవత్సరన్నర గడుస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదు. నిర్మాణం పూర్తయితే పేద, మధ్యతరగతి ముస్లింలకు ఉపయోగ కరంగా ఉంటుందని భావించిన వారికి నిరాశ ఎదురైంది నిలచిన నిర్మాణ పనులు ఎప్పుడూ ప్రారంభం అవుతా యో అని ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. 2005 ఏప్రిల్ 17న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నగరబాటలో భాగంగా మెట్ పల్లి పట్టణంలో పర్యటించారు. ఆ సమయంలో స్థానిక మైనార్టీ నాయకులు కలిసి షాదీఖానాకు స్థలం, నిధులు మంజూరుచేయాలని కోరారు. ఇందుకు ఆయన వెంటనే మైనార్టీ సంక్షేమశాఖ నుంచి రూ. 10 లక్షల నిధులను మంజూరు చేశారు. స్థలం ఎంపిక చేయడంతో. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 60 లక్షలు మంజూరు చేసింది. 2006లో అప్పటి ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు భూమి పూజ సైతం చేశారు.2022 ఏప్రిల్ 1 వ తేదీన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరోమారు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఎదురు చూపులతో నత్తనడకన పనులు ప్రారం భమయ్యాయి.చుట్టూ గోడల వరకు నిర్మాణం చేసి నిధులు మంజూరు కావడం లేదని కాంట్రాక్టర్ చేతులెత్తి వేయడంతో షాది ఖానా నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచాయి.మెట్‌పల్లి పట్టణం లో అత్యధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నారు.ఇందులో ఎక్కువగా పేద కుటుంబాలే ఉన్నాయి.షాదీఖానా తో ఈ కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎన్నికల్లో వారిని ఆకట్టుకోవడానికి షాదీఖానా నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తామని నేతలు హామీ ఇస్తున్నారు.కానీ గెలిచిన అనం తరం దానిని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.అలాగే ముస్లిం పెద్దలు సైతం పలుమార్లు ముఖ్యమైన ప్రజాప్రతి నిధులను కలిసి నిర్మాణ పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కొబ్బరికాయ కొట్టి,శంకు స్థాపనలు చేసి నిర్మాణ పనులు చేపట్టిన అర్ధాంతరంగా నిర్మాణ పనులు నిలిచి పోవడంతో ముస్లింమైనార్టీల నుండి సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

**ముస్లిం మైనార్టీలకు నిరాశ**

ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం కోసం మెట్ పల్లి పట్టణ ముస్లిం మైనార్టీ ప్రజలు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఎంతోమంది పేద ప్రజలు తమ ఇళ్లలో జరిగే వివాహ వేడుకలను జరుపుకోవడానికి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాదీఖానా నిర్మాణం పూర్తయితే తక్కువ ఖర్చులో వివాహ వేడుకలను జరుపు కోవాలని భావిస్తున్న ముస్లిం మైనార్టీ ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. ఎన్నో ఏళ్లుగా షాదీఖానా నిర్మాణం పూర్తవుతుందని ఆశ పడినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. నిర్మాణ పనులు నిలిచిపోయి సంవత్సన్నర కాలం గడిచినప్పటికీ నేటికీ ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు చొరవ చూపి సాధికార నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముస్లిం మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని అవగతం చేసుకోవాలి

**చురకలు విలేకరి, రాయికల్,జులై 2 :** విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని అవగతం చేసుకోవాలని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జియో మాగ్నెటిసం ఉత్తరఖండ్ లో భూ భౌతిక శాస్త్రవేత్త ముక్కెర లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాలను సందర్శించిన భూ భౌతిక శాస్త్రవేత్త ముక్కెర లక్ష్మీ నారాయణ విద్యార్థులకు విద్య ఆవశ్యకత గురించి దిశ నిర్దేశం చేశారు. విద్యార్థులు చిన్నతరం నుండే శాస్త్ర విజ్ఞానాన్ని అర్థం చేసుకొని శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్రతి అంశాన్ని శాస్త్ర విజ్ఞానానికి అనుసంధానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని మూట పెల్లి గ్రామవాసి ముక్కెర లక్ష్మీనారాయణ దేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్త కావడం అభినందనీయమని వీరు భారతదేశం నుండి అంటార్కిటికాకు పరిశోధన కోసం వెళ్లిన శాస్త్రవేత్తల బృందంలో సభ్యులుగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం శాస్త్రవేత్తను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ్,ఉపాధ్యాయులు గాజంగి రాజేశం,ముక్కెర శేఖర్,వేల్పుల స్వామి,ఎద్దండి రమేష్, హనుమంత రావు,జియావుద్దీన్,శ్రీలత,స్వర్ణలత, నీరజ,ముజాహిద్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పారితోషికం అందించిన ఎన్ఆర్ఐ

**చురకలు విలేకరి, గొల్లపల్లి, జులై 2 :** గొల్లపల్లి మండలం శంకర్రావుపేట వాస్తవ్యులు ఎడమల ఎల్లారెడ్డి స్మారకార్థం అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న ఎడమల భోజేందర్ రెడ్డి తాను చదువుకున్న మల్లన్న పేట ఉన్నత పాఠశాల పైన మమకారంతో గత సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో మల్లన్న పేట ఉన్నత పాఠశాలలో 544 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన లక్కాకుల వైష్ణవికి రూ.10000, 542 మార్కులతో రెండవ స్థానం సాధించిన చందనకు రూ.5000 ఇద్దరు విద్యార్థినిలకు ప్రోత్సాహకంగా అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు పేదరికం ఎప్పటికీ అడ్డు కారాదన్నారు. ఎడమల భోజేందర్ రెడ్డి అందించిన నగదు ప్రోత్సాహకం విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతూ భవిష్యత్తులో తాము ఇంకా బాగా చదువుకోవాలనే తపన పెరుగుతుందన్నారు.గత మూడు సంవత్సరాల నుంచి భోజేందర్ రెడ్డి మలన్నపేట పాఠశాలలో పదవ తరగతిలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇదే విధంగా నగదు బహుమతి అందిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట గ్రామ మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, వారి బంధువులు మల్లారెడ్డి , కిషోర్, ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజేశం, హరికృష్ణ, సత్య, రవీందర్, చంద్రశేఖర్, శరత్ చందర్, విజయ, ప్రకాష్, స్రవంతి, నందయ్య, రాజనర్సయ్య పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్ అప్పగించిన ఎస్ ఐ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (02) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదురు గ్రామానికి చెందిన ఆల్లెపు వైకుంఠం అను వ్యక్తి గత రెండు నెలల క్రితం రెడ్ మీ కంపెనీకి చెందిన ఫోన్‌ని పోగొట్టుకోగా సదరు పోన్ ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బుధవారం ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్ ఆల్లెపు వైకుంఠంకి ఫోన్‌ని అప్పగించారు.ఇక్కడ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 2 :** సైబర్ జాగ్రత్త దివస్ లో భాగంగా బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు ఆన్ లైన్ బెట్టింగ్స్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ, ఇతర సమాచారం అడిగితే చెప్పవద్దని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఇతరులకు అవగాహనా కల్పించాలని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో, సైబర్ సెల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. కొందరు సైబర్ నేరాలగాళ్ళు బెట్టింగ్ పెట్టాలని ప్రకటనలు పంపిస్తారని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.

## స్వస్థలానికి చేరిన వలసజీవి మృతదేహం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 2 :** జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్ దేశానికి వలస వెళ్లి అక్కడ గత నెలలో గుండెపోటుతో మృతి చెందాడు.దీంతో కుటుంబసభ్యులు రవీందర్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకరావాలని ఎస్ఆర్ఎస్ఐ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దీంతో స్పందించిన సీఎంవో కార్యాలయం రవీందర్ మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేసింది. బుధవారం ప్రభుత్వ సహకారంతో రవీందర్ మృతదేహం స్వస్థలమైన జగిత్యాలకు చేరుకోగా కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.మృతుని కుటుంబసభ్యులను మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పరామర్శించి ఓదార్చారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 2 :** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ పురుషుల గురుకుల డిగ్రీ కళాశాల ధర్మపురిలో ఎకనామిక్స్, జువాలజీ, కామర్స్ సబ్జెక్టులు భోదించుటకు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎలగొండ రాధకిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో ఎంఏ, ఎంఎస్సి,ఎంకం పీ జీ లో 55 శాతం తో పాటుగా పిహెచ్డి,నెట్,సెట్ అర్హత గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేట తో పాటు, జిరాక్స్ ధృవపత్రాలతో కళాశాలలో ఈ నెల 4 వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని గురుకుల డిగ్రీ కళాశాల లో బొదన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని ప్రిన్సిపల్ ఎలగొండ రాధకిషన్ కోరారు ఇతర వివరాలకు 8019429413 నంబర్ ను సంప్రదించగలన్నారు.

# వైభవంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు

## -అమ్మవారికి లక్ష పుష్పార్చన



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 2** : కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు నిరహిస్తున్నారు. బుధవారం వారాహి మాత కు లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసంలో 9 రోజుల పాటు జరుపుకునే ఒక ముఖ్య మైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందు తారని,కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు.ఈ నవరాత్రులు జూన్ 26 నుండి జులై4 వరకు జరుపుకుంటారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటం టే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో వచ్చే ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు. గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి దేవి నవరాత్రులు జరుపుతు న్నామని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుం టున్నారని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రు లను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అదువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 2** : మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు డాక్టర్స్ డే పురస్కరించుకొని పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డాక్టరు భగవంతునితో సమానమని, వైద్యుడు ఇంట్లో ఏ పండుగ అయినా, వృత్తి పట్ల శ్రద్ధ చూపించి హాస్పిటల్లో సందర్శన చేసిన తర్వాతనే ఇంటి పండుగలకు హాజరవుతారన్నారు. డాక్టర్లపై దాడులు ప్రతి యువత ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మల శ్రీనివాసరావు సెక్రెటరీ సురకంటి జైపాల్ రెడ్డి, ట్రెజర్ వేములవాడ చంద్రశేఖర్,జెడ్ సి పోలీస్ శ్రీనివాస్, పాస్టు జెడ్ సి గద్దం శంకర్ రెడ్డి పాస్ట్ ప్రెసిడెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ముద్దం ప్రసాద్ గౌడ్, గుండా రాకేష్, నాంపల్లి వేణుగోపాల్, భాష నర్సింగారావు, బొమ్మల శంకర్,బొమ్మెల శివ,గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# నోట్ బుక్స్ పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 2** : లయన్స్ క్లబ్ 320 జి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని దుబ్బలగూడెం ప్రాథమిక పాఠశాలలో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రి పంపిణీ చేసారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ధర్మపురి మండల విద్యాధికారి సీతలక్ష్మి మాట్లాడుతూ ధర్మపురి లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కొలిచాల శ్రీనివాస్, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కా శెట్టి శారద, లయన్స్ క్లబ్ ధర్మపురి అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్ర రావు కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, డిస్ట్రిక్ క్యాబినెట్ మెంబర్స్ జక్కు రవీందర్, భీమనాతి అశోక్, క్లబ్ ఎల్ సి ఎఫ్ రాపర్తి నరసయ్య, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్ లయన్ సభ్యులు కట్ట శ్రీహరి అక్కనపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డ్యూటీ సర్టిఫికెట్లను అందజేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 2** : గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లను అందజేయాలని కోరుతూ ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పత్తి రవీందర్‌కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తపస్ ధర్మపురి మండల అధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు

## ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, జులై 02** : మెట్ పల్లి పట్టణంలో 12 వార్డు టీచర్స్ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి షాకీర్,వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా త్రిశక్తి ఆలయ

## చతుర్థి వార్షికోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 2** : మెట్ పల్లి పట్టణంలోని త్రిశక్తి ఆలయ చతుర్థి వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు విధుమౌళి శర్మ ఆధ్వర్యంలో పుణ్యాహవచనం, 108 కలశాలతో అభిషేకం, యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## భార్య కాపురానికి

## రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 2** : ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామం లో అలకుంట రాజశేఖర్ అనే వ్యక్తి భార్య కాపురా నికి రావడం లేని పురు గుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడినట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అలకుంట రాజశేఖర్కు ఎనిమిదేళ్ల క్రితం ధర్మపురికి చెందిన జ్యోతితో వివాహమైందని, ఇటీవలే రాజశేఖర్ ఉపాధి నిమిత్తం దుబాయికి వలస వెళ్లగా జ్యోతి తన పుట్టింటికి వెళ్లి పోయిందని, రెండు నెలల రోజుల క్రితం రాజశేఖర్ స్వదేశానికి తిరిగి వచ్చాడు. రాజశేఖర్ వచ్చిన నెల తర్వాత జ్యోతి గొడవ జరుగగా, జ్యోతి తన పుట్టింటికి వెళ్లిపోయిందని, మంగళవారం తన భార్యతో ఫోన్లో మాట్లాడి ఇంటికి రావాలని రాజశేఖర్ కోరగా జ్యోతి నిరాక రించడంతో మామిడితోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని తల్లి అలకుంట శంకరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను

## పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 2** : వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కోరుట్ల పట్టణంలోని పలు వార్డుల్లో బుధవారం పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ జి.రవీందర్ పరిశీలించారు. పట్టణాన్ని శు భ్రంగా, ఆరోగ్యంగా ఉంచే లక్ష్యంతో చేపట్టిన ఈ పరిశీలనలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ప్రజలకు ఒకసారి వాడి పారేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడరాదని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాలువల్లో పేరుకుపోయిన చెత్తను జేసీబీల సహాయంతో తొలగించారు. రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. అలాగే, నిలువున్న నీటిని తొలగించి, భవన నిర్మాణ వ్యర్థాలతో గుంతలను పూడ్చించే పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది అశోక్, మహేమూద్, జవాన్లు, సంబంధిత వార్డు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దు

### -సారంగాపూర్ ఎస్ఐ గీత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 2 :** ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దని సారంగాపూర్ ఎస్ఐ గీత అన్నారు.జగిత్యాల జిల్లా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారం గ్రామంలో బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మూఢ నమ్మకాలు,ఆత్మహత్యల నివారణ,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు, నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సారంగాపూర్ ఎస్ఐ గీత మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దీనివల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు.సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్తులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమాన స్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్‌కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రజలు కృషి చేయాలని సూచించారు. మంత్రాలు తంత్రాలు,మూఢనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ జి సత్యనారాయణ స్వామికి

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

### -డాక్టర్ జి సత్యనారాయణ స్వామి పుట్టపర్తి సాయిబాబా లాంటి వారు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 02 :** ఎల్లారెడ్డిపేట ఆశ్వీణి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి పుట్టపర్తి సాయిబాబా లాంటి వారని ఈ ప్రాంత ప్రజలకు దేవుడని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, దోమ్మాటి నర్సయ్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయిలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సత్యనారాయణ స్వామి కి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు, శాలువాలు కప్పి వారు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు కార్పో రేట్ హాస్పిటల్ స్థాయి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని ఆయన కొనిఆడారు.అన్ని రకాల స్పెషలిస్ట్ డాక్టర్లతో అన్ని రకాల వైద్యాన్ని అందిస్తున్న దేవుడు డాక్టర్ సత్యనారాయణ స్వామి అన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణ స్వామికి మంగళవారం బ్లాక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు పందిర్ల లింగం గౌడ్, వంగ మల్లారెడ్డి, బందారి బాల్ రెడ్డి గంట బుచ్చ గౌడ్, గంట కార్తీక్ గౌడ్ ఉప్పుల రవి డాక్టర్ దే శుభాకాంక్షలు తెలిపారు.

# డా.బీవీ పట్టాభిరామ్ మృతిపట్ల మేజిక్ రాజా దిగ్భ్రాంతి

### -తన ప్రగాఢ సంతాపం
### -ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటన్న రాజా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** ప్రముఖ ఇంద్రజాలికులు, ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, హిప్నాటిస్ట్ డా.బీవీ పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల స్థానిక ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటన్నారు. ఆయనతో తనను పేరు పెట్టి పలకరించే వ్యక్తిగత సాన్నిహిత్యం ఉందన్నారు. 1980వ దశకంలో తాను మేజిక్ నేర్చుకొనే కొత్తలో ఒక దినపత్రికలో ప్రతి ఆదివారం 'మాయా వినోదం' శీర్షికన వచ్చే మేజిక్ సీక్రెట్స్ ను ప్రాక్టీస్ చేసి ప్రదర్శించే వాడినన్నారు. ఇప్పటికీ ఆ పుస్తకాలు తన వద్ద ఉన్నాయన్నారు. తనకు మేజిక్ లో కలిగే సందేహాలకు ప్రత్యుత్తరం ద్వారా సమాధానమిచ్చే వారన్నారు. ఫోన్లు లేని కాలంలో తాము తరచుగా ఉత్తరాలు రాసుకొనే వారమని, ఆయన నుండి ప్రతియేటా నూతన సంవత్సర శుభాకాంక్షల గ్రీటింగ్ కార్డులు అందుకోవడం ఒక మధురస్మృతియని,ఆ ఉత్తరాలు, గ్రీటింగ్ కార్డులు ఇప్పటికీ అపురూపంగా దాచుకున్నానన్నారు. తాను మేజిక్ నేర్చుకోవడానికి, మెజీషియన్ గా ఎదగడానికి ఆయన ప్రత్యక్ష, పరోక్ష ప్రోత్సాహమూ కారణమన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోను ఆయనకు అనుబంధముందని గత ఎఫ్.సీ.ఐ ఆనంద్ కేంద్రాలో నిర్వహించిన పలు ఉగాది ఉత్సవాలలో ఆయన ప్రదర్శనలను తిలకించి ప్రత్యక్షంగా కలుసుకోవడం జరిగిందన్నారు.దివ్యాంగులకు ఆర్థిక సహాయం కోసం స్థానిక కవిత థియేటర్ లో నిర్వహించిన కార్యక్రమానికి కూడా హాజరయ్యానన్నారు. ఆయన పుస్తకాలు ఎన్నో చదివి, తన పర్సనల్ లైబ్రరీలో భద్రపరుచుకున్నానని, గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరైన ఆయనను కలుసుకొన్నప్పుడు తన కొత్త పుస్తకం 'ఒక్కడు' ఆటోగ్రాఫ్ తో బహూకరించి.. చదివి, తన అభిప్రాయం రాయమన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. కరీంనగర్, గోదావరిఖనికి వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాలకు ఎప్పుడు వచ్చినా..తనను కలుసుకోమని వ్యక్తిగతంగా ఫోన్ చేసే వారన్నారు. గత ఫిబ్రవరిలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో గజమాలతో సత్కారాన్ని, పిసి సర్కార్ సీనియర్ స్మారక పురస్కారాన్ని, ఆయన చేతుల మీదుగా అందుకోవడం తన జీవితంలో మరపురాని ఘట్టమన్నారు. మేజిక్ లోను, పర్సనాలిటీ డెవలప్మెంట్, మోటివేషనల్ స్పీకర్ గానూ తాను పట్టాభిరామ్‌కు ఏకలవ్య శిష్యుడినన్నారు. ఎందరికో స్ఫూర్తి ప్రదాత,తనకు గురుతుల్యులు డా.బీవీ పట్టాభిరామ్ మృతి ఇంద్రజాల, వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరనిలోటని, ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 2 :** కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలను బుధవారం టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్, అచ్చ లావణ్య, గోపు సురేష్, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 2 :** జగిత్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తూ పెద్దపల్లి జిల్లా బదిలీపై వెళ్లిన జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ నమిలకొండ అనుపమను బుధవారం పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై స్పందించిన కమిషనర్



**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 2 :** కోరుట్ల పట్టణం 19వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నాజియా పర్వీన్ వార్డు సమస్యలను మున్సిపల్ కమిషనర్ జీ.రవీందర్ కు తెలియజేశారు. ఈ ఫిర్యాదు చేయగానే కమిషనర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారుల సమక్షంలో వార్డును సందర్శించారు. ఈ సందర్శనలో వార్డులో నిల్వ ఉన్న నీటి గుంతలను పూడ్చించడం, పిచ్చి మొక్కలను తొలగించడం వంటి తక్షణ చర్యలు తీసుకున్నారు. వార్డులోని రోడ్లు, డ్రైనేజీ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వార్డు ప్రజలు ఈ చర్యలకు సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్, మాజీ కౌన్సిలర్ నాజియా పర్వీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర కార్మికశాఖమంత్రి వివేక్ వెంకట్‌స్వామిని కలిసిన మృత్యుంజయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 02 :** తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్‌స్వామిని పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం బుధవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అబినందనలు తెలిపారు.

### ఆస్తి పన్ను బకాయిలు వసూలు చేసిన

# ఘనత కమిషనర్ సమ్మయ్యకు దక్కింది

**-బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వెల్లడి**



**చురకలు విలేఖరి, హుజురాబాద్, జూలై, 02 :** పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా మున్సిపల్ కార్యాలయంలో ఇంటి టాక్స్ షాపింగ్ కాంప్లెక్స్ టాక్స్ వివిధ రకాల టాక్స్ లను చెల్లించకుండా పెండింగ్లో ఉన్న అన్ని రకాల మున్సిపల్ బకాయిలను వసూలు చేసిన ఘనత హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వారి సిబ్బందికి పేరు దక్కింది అని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో హుజరాబాద్ మున్సిపల్ బాకీ పడ్డ బకాయిలను వసూలు చేసి హుజురాబాద్ మున్సిపల్ పేరును రాష్ట్రస్థాయిలో మున్సిపల్ లో మొదటి స్థానం రావడానికి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతోపాటు వారి సిబ్బంది ఇంటి ఇంటికి ప్రతి షాప్ కు బకాయిలు పడ్డ ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి మీరు మున్సిపల్ బకాయిలు ఉన్నారు కనుక మీరు వెంటనే మున్సిపల్ బకాయిలను చెల్లించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేసిన మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వారి ఇంటి వద్దకు వెళ్లి ఈ తేదీలోపు మీరు బకాయి ఉన్న మున్సిపల్ టాక్స్ లను వెంటనే చెల్లించాలని ఈ తేదీలోపే అని చెప్పి ఆ ఇంటి యజమానులకు ఆ షాప్ యజమానులకు విజ్ఞప్తి చేయగా వారందరూ ముందుకు వచ్చి హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో బకాయిలు ఉన్న షాపు ఇంటి టాక్స్ లను చెల్లించటంతో హుజురాబాద్ మున్సిపల్ పేరు కూడా మొదటి స్థానంలో దక్కింది అలాంటి సమయంలో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మిషన్ మరియు వరంగల్ ఆర్జెడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం పొందిన అధికారి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు హుజురాబాద్ పట్టణంలో అంతట మంచి పరిశుభ్రత ప్రతిరోజు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్ని వాడలలో కాలినడకతో నడుస్తూ తన కీలు చేస్తున్న అధికారి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అని చెప్పవచ్చు ఇలాంటి మంచి అధికారిని కాపాడుకోవాల్సిన బాధ్యత హుజురాబాద్ ప్రతి పౌరునిపై ఉంటుంది కనుక హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య వచ్చినప్పటి నుండి పరిశుభ్రతతో పాటు ఎవరు ప్రజలు కూడా వెళ్లి హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్య దృష్టికి ఆ సమస్య తీసుకొని వచ్చిన వెంటనే ఆ సమస్య పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తున్న అధికారి హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు ఆ పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఇలాంటి అధికారి హుజరాబాద్ పట్టణం ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ మరియు ఎవరైనా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయానికి వెళ్లకుండా ఫోన్ కాల్ చేసిన కూడా తను మాట్లాడి ఆ సమస్య తన దృష్టికి ఆ వాడకు సంబంధించిన ప్రజలు తెచ్చినప్పుడు ఆ సమస్య పరిష్కరించడానికి తన సిబ్బందికి తెలియజేసి ఆ సమస్య పరిష్కార అయిందా లేదా అని తెలుసుకునే వ్యక్తి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు అలాంటి అధికారికి ప్రత్యేక అభినందనలు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు హుజురాబాద్ పట్టణం మున్సిపల్ కమిషనర్ గా సమ్మయ్య పదవి బాధ్యతలు చేపట్టిన ఆరోజు నుండి ప్రతిరోజు హుజురాబాద్ పట్టణంలో అన్ని రోడ్లపై అన్ని వాడలలో అతను కనపడేది అలాంటి అధికారి ఉత్తరాభాగ్ మున్సిపల్ కమిషనర్ కు ఆ పేరు దక్కింది ప్రతిరోజు హుజురాబాద్ పట్టణంలో ఏదో ఒక వాడాలో మురికి కాలువలు పరిశుభ్రత నీటి సరఫరా ఇలా ఉంది అని మున్సిపల్ సిబ్బంది సరిగా పని చేస్తున్నారా లేదా అని కూడా ప్రతిరోజు తనకి చేస్తుంటాడు ఉదయం 5:00 నుండి 12 గంటల వరకు మున్సిపల్ కార్మికులు ఎక్కడ ఎక్కడ పని చేస్తున్నారు అక్కడికి వెళ్లి తనకి చేసి ఇలా చేయండి అలా చేయండి అని చెప్పి సలహాలు ఇస్తున్న అధికారి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు ఆ పేరు దక్కిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

## పోయిన సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ఐ రాహుల్ రెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 02 :** ఎల్లారెడ్డిపేట మండలం బాకూర్పల్లి తండా గ్రామ పంచాయితీకి చెందిన రామావత్ మోహన్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాహుల్ రెడ్డి సి ఈ ఐ ఆర్ యాప్ ద్వారా ఐయమ్ ఈ నెంబర్తో సెల్ ఫోను దొరకబట్టి బాకూర్పల్లి తండాకు చెందిన బాధితుడు రామావత్ మోహన్కు పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..... ఎవరైనా సరే సెల్ ఫోన్లు పోయిన దొంగలించబడిన నేరుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే సి ఈ ఐ ఆర్ అనే టెక్నాలజీ ద్వారా వీలైనంత తొందరగా సెల్ఫోన్ గుర్తించి పట్టుకోవచ్చని వారు తెలిపారు. సెల్ఫోన్ పోయిన బాధితుడు మోహాన్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్ఐ రాహుల్ రెడ్డిని సన్మానించిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 02 :** ఎల్లారెడ్డిపేట ఎస్ ఐ రాహుల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఎల్లారెడ్డి పేట మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు నంది కిషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు శాలువాలతో బుదవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్రెడ్డి, జిల్లా కోశాధికారి తడకల దేవరాజు, పట్టణ అధ్యక్షులు బాద రమేష్ మాజీ పట్టణ అధ్యక్షులు మీసం రాజ్యం , జవ్వాజీ లింగం, మండల ప్రధాన కార్యదర్శి మెగి నరసయ్య, మండల ఉపాధ్యక్షులు మహేందర్, మండల మున్నూరు కాపు సంఘం మహిళా ప్రతినిధి ఆకుల దేవవ్వ, మండల కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు ఆకుల లత , గ్రామ శాఖల అధ్యక్షులు భూపతి, మేడిశెట్టి ప్రభాకర్, ఉప్పుల రవి, తదితరులు పాల్గొని ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సత్సంగ సదనం ఆధ్వర్యంలో నగర సంకీర్తన



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట జూలై 02 :** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ని సత్సంగ సదనం ఆద్వర్యంలో జులై 6 వ తేదీ ఆషాడ శుద్ధ ఏకాదశి నుండి నగర సంకీర్తన ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు ప్రారంభమవుతుందని సత్సంగ సదనం ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు. నవంబర్ 1 శనివారంరోజున శ్రీ రామకోటి స్తూపములో లిఖిత రామ కోటిని సమర్పించడం జరుగుతుందని భక్త సంఘం తరపున మేగీ నరసయ్య గోశిక దేవదాసు పోతూ ఆంజనేయులు సనుగుల ఈశ్వర్ భక్త బృందం ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు,ఇట్టి కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్త బృందం,గోదా గోష్టి మహిళా భజన పరులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సత్సంగ సదనం ట్రస్టు అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# పర్యావరణ్ కాంపిటీషన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీని హరిత్ ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదంతో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. ఈనెల 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.

**పోటీ ఐదు విభాగాలలో..**

1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు, ఇతరులు, సాధారణ పౌరులు పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈకో మిత్ర అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చన్నారు. హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క



నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి,అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, జిల్లా జాతీయ హరితదళం కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్,జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ సిహెచ్. మల్లేష్, జిసిడివో కవిత,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి 15000 ఆర్థిక సహాయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నగునూరి నరసయ్య కుమారుడు అనిల్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగాదుద్దిల్ల శ్రీపాద రావు జ్ఞాపకార్థం కమాన్ పూర్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కమాన్ పూర్ పట్టణం లోని హనుమాన్ నగర్ కి చెందిన నగునూరి అనిల్ s/o నర్సయ్య గౌడ్ కి 15, 310 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 20రోజుల కిందట మెదడులో రక్తం గడ్డకట్టడంతో హాస్పిటల్ లో చేరగా ఇప్పుడు మెదడు వాపు వచ్చి యూరిన్ లో రక్తం వస్తు విషమ పరిస్థితులో వున్నారు. కమాన్ పూర్ మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 15,310/- అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల యువజన అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్ మరియు ఉపాధ్యక్షులు కొంతం నిరంజన్ సోప్పరి సంతోష్, నల్లెల్లి శంకర్, రాజా మహేందర్,సుమన్ బాబు , పవన్, రవీందర్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయాలి

**-కరీంనగర్లో ఇన్నేళ్లుగా జరిగిన అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వమే నిధులిచ్చింది**
**-కరీంనగర్ పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు**
**-బిజెపి నాయకులు, మాజీ మేయర్ సునీల్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 2 :** కరీంనగర్ నగరంలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించ కోరుతూ బిజెపి నాయకులు , మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పమేలాసత్పతిని బిజెపి శ్రేణులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ నగరంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు విడుదల చేసి,నగర ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరపాలక సంస్థ పరిధిలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని , నగరపాలక సంస్థ కు ఇప్పటి వరకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదన్నారు.దీంతో నగర వ్యాప్తంగా అభివృద్ధి కుంటుబడిపోయిందని , ఎక్కడి కక్కడ పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని,అందుకే జిల్లా కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా గత ఆరు సంవత్సరాల కాలంలో నగరంలో ఏమైనా అభివృద్ధి పనులు జరిగాయి అంటే అవి కేవలం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులతో మాత్రమేనన్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వం నుండి 8 వందల కోట్లు విడుదల చేయించడం తోనే స్మార్ట్ సిటీలో నగరం అభివృద్ధి చెందిందని, పట్టణ రూపురేఖలు మారాయని చెప్పారు.అమృత్ 1,2 పథకం ద్వారా 279 కోట్లతో త్రాగు నీటికి సంబంధించిన పనులు గతంలో నగరంలో పూర్తి చేయగా ప్రస్తుతం విలీన డివిజన్లలో కొనసాగుతున్నాయన్నారు. 15 ఫైనాన్స్ 100 కోట్ల నిధుల నుండి నగరంలో గత ఆరు సంవత్సరాల కాలం లో పెద్ద ఎత్తున పనులు చేపట్టడం జరిగిందని,గత ఆరు సంవత్సరాల కాలంలో అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం రూపాయి ఇచ్చిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ ప్రజల కోసం సొంతంగా నిధులు పెట్టి అభివృద్ధి పనులు చేయలేని స్థితిలో ఉందన్నారు.నగరంలో వసూలు అయ్యే పన్నులు నగరపాలక సంస్థ వ్యవహారాలకే సరిపోతాయని , ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే స్థితిలో నగరపాలక సంస్థ లేదన్నారు. 2023 నుండి కరీంనగర్ నగరంలో దాదాపు 70 చోట్ల అప్పటి కాంట్రాక్టర్లు రోడ్లను తవ్వి వదిలి పెట్టి పోవడం వల్ల నగరంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్టు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వర్షాకాలం వచ్చింది కాబట్టి పెండింగ్ లో ఉన్న పనుల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 100 కోట్లు రూపాయలు గ్రాంటు రూపంలో నగరపాలక సంస్థ కు విడుదల చేయాలని , ప్రభుత్వం నుండి నిధులను విడుదల చేయించేలా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ నగరం అభివృద్ధి పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటే,ప్రభుత్వం మల్లీ చుట్టు ప్రక్కల ఉన్న 5 గ్రామాలను విలీనం చేసి మున్సిపల్ పరిధిని పెంచి నగరపాలక సంస్థ పైన ఎనలేని భారం మోపే దుస్థితిని తెచ్చిందన్నారు. ప్రభుత్వానికి కరీంనగర్ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకపోవడం దురదృష్టకర మన్నారు.5 లక్షల జనాభా ఉన్న నగరాన్ని ఇంకా పెంచుకుంటూ పోయి... ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించ కుండ ఏ విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతాయని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నగర ప్రజల సమస్యలు తీర్చుతుందో అర్థం కానటువంటి పరిస్థితి ఉంది కాబట్టి బీజేపీ పక్షాన మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి ని కలిసి వినతి పత్రం అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికార పార్టీ,ప్రజా ప్రతినిధులు ఎవరు కరీంనగర్ నగరాన్ని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఏ నాయకుడు కూడ కరీంనగర్ నగరాన్ని , సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో లేరని,ఎంతసేపు వారి పనులు రాజకీయాలు తప్ప కరీంనగర్ ను పట్టించుకునే నాధుడు లేడన్నారు. అధికారులే ప్రజల బాధలు సమస్యలను అర్థం చేసుకోవాలని నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ డానికి మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ చొరవ తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కరీంనగర్ పట్టణ సమస్యలు పరిష్కరించలేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో

# గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తా

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేస్తానని పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. బుధవారం రోజున మంథని పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని స్థానిక గ్రంథాలయ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరిశీలించారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో వాటర్ బోర్వెల్, మోటార్స్, రేకుల్ షెడ్, సుమారు పది లక్షల నిధులతో మంత్రి శ్రీధర్ బాబు నిర్మించబోతున్నారు. త్వరలోనే మంథని గ్రంథాలయ భవనా న్ని జిల్లాలోని అతి సున్నితమైన భవనా న్ని నిర్మాణం చేస్తానని అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నిరుద్యోగుల ఉద్యోగ నిలయాలుగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి మెంబర్ శశిభూషణ్ కాచే, సహకార చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ నాయకుడు అజీమ్ ఖాన్, కుదుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఆరెల్లి వరుణ్ గౌడ్, బెజ్జంకి డిగంబర్, గద్దం సత్యనారాయణ, బూడిద రమేష్, చంద్రు విజయ్, ఎరుకల సురేష్, శ్రీనివాసు ఫహీం. శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు.

### కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్‌ను

# ప్రారంభించిన జీవన్‌రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 2 :** జగిత్యాల పట్టణంలోని రాంబజార్ రోడ్ లో కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యాజ మాన్యం కొత్త మోహన్ కుటుంబ సభ్యులకు ఇసందర్భంగా జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, మునిందర్,కాంగ్రెస్ నాయకులు కమాటల శ్రీనివాస్,జిల్లా గంగాధర్ , ప్రకాష్ యువజన నాయకులు రఘువీర్ గౌడ్ ,గుండ మధు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి పోతరవేన రాజీనామా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 2 :** భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బిజెపి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పదవికి, మంథని మండల ఇన్చార్జి పదవికి బుధవారం రాజీనామా చేసినట్లు మంథని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ తెలిపారు. ఈ మేరకు బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమ కారుడు, పార్టీలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన ప్రజానాయకుడు మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించక పోవడం శోచనీయం అన్నారు. అన్ని వర్గాల కులాల మరియు కార్మిక సంఘాల మద్దతున్న రాజకీయ నాయకుడు ఈటెల రాజేందర్ అని వీరికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తే తెలంగాణ లో పార్టీ మరింత బలోపేతం చెంది తెలంగాణలో బీజేపీ అధికారం లోకి వస్తుంది అనే ఆశ ఉండేది.కానీ ప్రజల మనిషి అయిన ఈటెల రాజేందర్ కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇవ్వక పోవడం తో మనస్తాపానికి గురైన నేను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి,పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నానని అన్నారు.ఇన్ని రోజులు స్వంత తమ్ముడిలా చూసి నాకు బీజేపీ పార్టీలో ఎన్నో బాధ్యతలు ఇచ్చి గౌరవించిన పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కి, ఇన్ని రోజులు నాకు అన్ని విధాలుగా సహకరించిన బీజేపీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు. బిజెపిలో సైతం రాజకీయాలు పెరిగి పోయాయని అన్నారు. కాగా గతంలో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసి ప్రస్తుత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు నమ్మకమైన శిష్యుడిగా మెదిలారు. ప్రస్తుతం ఆయన చూపు హస్తం వైపు వెళ్లేందుకు సిద్ధపడుతున్నట్లు ఆయన మిత్రుల ద్వారా సమాచారం అనేది. ఏది ఏమైనా ఆయన రేపో మాపో తన రాజకీయ భవిష్యత్తును ప్రకటించనున్నానని ఆయనే స్వయంగా పేర్కొన్నారు.